# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




కేసీఆర్‌పై కడియం ఫైర్ | 2

సంపుటి : 01 | సంచిక : 72 | వరంగల్ | శుక్రవారం, 28 నవంబర్ 2025 | పేజీలు : 03




కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా

# పనిచేయాలి

- కాంగ్రెస్ లో కి చేరిన వారికి సముచిత స్థానం
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

3 లో

ఎన్నికల ప్రచారానికి

# శంఖారావం

## సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టబోతున్నాడు.డిసెంబర్ 1 నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేనున్నారు.కా గా ఇప్పటికే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచ్ బరిలోకి దింపేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. గెలిపిగెలిపే లక్ష్యంగా ఆయా అసెంబ్లీ నియోజవర్గాల ఎమ్మెల్యేలు, నియోజవర్గం ఇన్చార్జిలు అభ్యర్థులను ప్రకటించడంలో కీలక భూమిక పోషిస్తున్నారు. గ్రామాల్లో పట్టున్న కాంగ్రెస్ నాయకులను సర్పంచ్ బరిలోకి దింపేందుకు ముందుకు వెళ్తున్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# కేటీఆర్‌పై కడియం ఫైర్



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్ సభ్యత సంస్కారం మరిచి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను కేటీఆర్ లాగా అయ్య పేరు చెప్పుకొని, కుటుంబం పేరు చెప్పుకొని రాజకీయాలు చేయడం లేదని నేను స్వంతంగా ఎదిగిన నాయకున్ని అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ఎక్కడ ఉండే వాడో అయన ఊహకే వదిలేస్తున్నాని అన్నాడు. కడియం శ్రీహరి 100శాతం దమ్మున్న నాయకుడని అన్నారు. నీతి, విలువల గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్ కు లేదని తెలిపారు. కేసీఆర్ లేని రోజు బిఆర్ఎస్ పార్టీ ముక్కలు, చెక్కలు అవుతుందని అన్నారు. కేటీఆర్ నాయకత్వం నచ్చకనే హరీష్ రావు దూరంగా ఉంటున్నాడని అన్నారు. హరీష్ రావు కేసీఆర్ ఉన్నాడు కాబట్టే ఆగుతున్నాడని, కేసీఆర్ తర్వాత ఆయన దారి అయన చూసుకుంటాడని తెలిపారు. కేసీఆర్ ఉన్నంత వరకే బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆ తర్వాత ముక్కలు చెక్కలు అవుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియంను కలిసిన జనగామ డీసీసీ అధ్యక్షురాలు



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్:** స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన లకావత్ ధన్వంతి కి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో అన్ని వర్గాల నాయకులను కలుపుకొని పోవాలని తెలిపారు. జిల్లాలో పార్టీ పటిష్టానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామం నుండి మాజీ వైస్ ఎంపిపి కొండబోయిన కిరణ్ కుమార్, కొండబోయిన కేకే రాములు, నర్సిరెడ్డి తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా సోమయ్య



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో గ్రామాల్లో ఎన్నికల వేడి అల్లుకుంది. వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆయా పార్టీల అభ్యర్థుల సర్పంచ్ స్థానాలకు అన్వేషణ మొదలుపెట్టారు. అందులో భాగంగానే మండలంలో తొలిసారిగా సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ అభ్యర్థిని ఏకగ్రీవంగా పార్టీ ప్రకటించింది. మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థుల ఎంపికలో ఇరవెన్ను గ్రామ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కలిసి ఇరవెన్ను బీ ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినీ ఏక గ్రీవంగా గాదరి సోమయ్య ని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిపించాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పాలకుర్తి వాణి, వర్ధన్నపేట :** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వర్ధన్నపేట బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోవర్ధన్నపేట మండలంలోని గ్రామ ఇంచార్జీలు నాయకుల, వారిగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. కాంగ్రేస్ నుండి బీ ఆర్ ఎస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారని, సర్వేలన్నీ మన వైపే ఉన్నాయని తెలిపారు. ఈ మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య నాయకులు, గ్రామ ఇంచార్జీలు, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్, సోషల్ మీడియా నాయకుల పాల్గొన్నారు.

## సీనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో చెన్నూర్ క్రీడాకారులు





**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నెల 2 వ తేదిన జనగామ జిల్లాలోని ప్రిస్టన్ హై స్కూల్ లో జరిగిన జనగామ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ లో పాలకుర్తి మండలంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన బాలబోయిన సందీప్, రావుల కుమారస్వామి పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ ఎంపిక పోటీలలో దాదాపుగా 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపిక అయినా క్రీడాకారులు ఈ నెల 28, 29, 30 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలోని ఇచోడ్ లో జరిగే 12వ తెలంగాణా రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొననున్నారు. వారిని చెన్నూర్ గ్రామ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు సందీప్, కుమారస్వామి లను అభినందించారు.



## మృతుని కుటుంబానికి సరుకులు పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన రంగు కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం రోజున వారి కుటుంబాన్ని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పరామర్శించా రు. 25 కేజీల బియ్యం, నెల సరిపడా నిత్యావసరాలను అందజేసి ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారలు ఉంటాయని ధైర్యం చెప్పారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి. మహాలక్ష్మి కూరగాయల షాప్ వారి సహకారంతో అందించినట్లు తెలిపారు.




## జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం

**పాలకుర్తి వాణి, జనగామ:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను ఏర్పాటు చేశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి జనరల్ అబ్సర్వర్ నిఖిల ప్రారంభించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మీడియా సెంటర్ ను, సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అబ్జర్వర్ కి తెలిపారు. డిపిఆర్ ఓ పల్లవి, ఈడీఏం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




# గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

- **కాంగ్రెస్ లో కి చేరిన వారికి సముచిత స్థానం**
- **టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి వాణి, తొర్రూరు :** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించటం ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రణరంగంలో దిగి విజయకేతనం ఎగరవేషందుకు పనిచేయాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ సట్ల నాగలక్ష్మి , మాజీ ఎంపీటీసీ ధర్మారావు కిరణ్, సుమారు వంద మంది కార్య కర్తలు, ముఖ్య నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చెర్లపాలెం గ్రామ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి, పారదర్శకత, ప్రజల అన్నారుసమస్యలపై వెంటనే స్పందించే నాయకత్వం అవసరం అనే భావన బలపడుతోందని,అలాంటి సమయంలో మాజీ సర్పంచ్ నాగలక్ష్మి , మాజీ ఎంపీటీసీ ధర్మారావు కిరణ్ వంటి అనుభవజ్ఞులు కాంగ్రెస్ పార్టీలో చేరడం మా పార్టీకి చాలా శక్తినిచ్చే అంశం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి అన్నారు వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని అన్నారు. పార్టీ బలపడేందుకు, గ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసి కట్టుగా పనిచేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ భారీ చేరికలతో చెర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలం గణనీయంగా పెరిగిందని తెలిపారు.




## పకడ్బందీ ఏర్పాట్లతో

# పంచాయితీ ఎన్నికలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** త్వరలో నిర్వహించే గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధించిన స్టేషన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెండిరగ్ కేసులు, నిందితుల అరెస్టులు, నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలు మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. డిసిపిలు అంకిత్ కుమార్,రాజమహేంద్ర నాయక్, కవిత,ఏ.ఎస్పీలు శుభం, చైతన్య, అదనపు డిసిపిలు రవి,ప్రభాకర్, బాలస్వామి, సురేశ్‌కుమార్, శ్రీనివాస్‌తో పాటు ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనగాం జిల్లా కొడకండ్ల మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో విస్తృత పర్యటన నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ నాయక్ నేతృత్వంలో పదిమంది ముఖ్య కార్యకర్తల బృందం గురువారం లక్ష్మక్కపల్లి,పెద్దబాయి తండ సీఎం తండా, రేగుల రేగుల తండా, మైదం చెరువు తండ ,గిర్ని తండ గ్రామాలను సందర్శించి గ్రామ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు గ్రామ పెద్దలతో సమావేశమై గ్రామాలను ఏకగ్రీవం చేసుకుంటే ప్రభుత్వం ద్వారా 15 లక్షల నజరానా వస్తుందని తెలపడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లోని అభివృద్ధి పనుల గురించి అవగాహన కల్పించారు. సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గ్రామస్థులను కోరారు. గ్రామ సమస్యల పట్ల సూచనలు, అభివృద్ధి అవసరాలపై గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సురేష్ నాయాక్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నెమరుగోమ్ముల వెంగళ రావు, నారెడ్డి వెంకటరెడ్డి, రాజేష్, రవీందర్, నాగరాజు, తుమ్మ శ్రీనివాస్ గ్రామాధ్యక్షులు బిక్షపతి, జంపాల శ్రీనివాస్ సుదీర్, సిద్దు, శివ, రవి, జంపాల ఎలికట్టే వెంకన్న పాల్గొన్నారు.

# బహుమతులు అందజేత

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఇంగ్లీష్ ఒలింపియాడ్ మరియు ఎడ్యుక్వెస్ట్ టాక్ అనే అంశాలపై పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఎడ్యుక్వెస్ట్ టాక్ సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ చిట్యాల పాఠశాలకు చెందిన రాపోలు రవికిర్తన్ మరియు జూనియర్ విభాగంలో దేశెట్టి శరణ్య ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్ ఒలింపియాడ్ సీనియర్స్ విభాగంలో రాపోలు రవికిరణ్ మరియు జూనియర్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవుతాపురం కి చెందిన వరుణ్ ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి శ్రీ బుధారపు శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్ జి శివకుమార్, డీకే వెంకటేశ్వర్లు, తకి పాషా, అంజయ్య, భాస్కర్, రాజలింగం, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్రంలో తొలి సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక

**పాలకుర్తి వాణి, ప్రతినిధి :** ఇంద్రవెల్లి మండలంలోని తేజపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులందరినీ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాలెగుడా, డోబ్బిగూడ, తేజపూర్ గ్రామ పటేల్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఎన్నికలు అవసరం లేకుండా స్వచ్ఛందంగా కోవా రాజేశ్వర్‌ను సర్పంచ్‌గా ఎంపిక చేయడంతో పాటు 8 మంది వార్డు సభ్యుల ఎన్నుకున్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341